రష్యానుండి మిగ్ విమానాలు కొనుగోలుచేస్తే భారత్ పాశ్చాత్యులనుండి కొనుగోలుచేసిన ఆయుధాల రహస్యాలు రష్యనులకు తెలిసి పోతాయనే విమర్శ అసంబద్ధమనీ, ఈ విషయంలో భారత్ స్వీయ శ్రేయోదృష్టితోనూ, సైనికబలం పలకనుగుణంగానూ ఖచ్చితంగా వ్యవహరిస్తుందనీ శ్రీ మీనన్ అన్నారు.

భారతదేశంలో ఈనాడు కూడ రష్యన్ విమానాలు హెలికాప్టర్లు ఉన్నాయనీ, వీటిచాయలకు భారతీయులు తిప్ప అన్యులు వెళ్ళటానికి వీలు లేదనీ, అదేవిధంగా పాశ్చాత్యదేశాల నుండి కొనుగోలుచేసే విమానాలన్నిటికి రక్షణలను వెళ్ళనివ్వరనీ శ్రీ మీనన్ వివరించారు.

భారత నౌకావిమాన పదాతిదళాలలో నేడున్న వైవిధ్యాన్ని క్రమేణా తగ్గించి ముప్పైనాలుగూ లేవని రక్షణమంత్రి సభ్యుల హర్షధ్వానాలమధ్య ప్రకటించారు.

పాకిస్తాన్ కానీ, చైనాకానీ చేసిన అక్రమణ లన్నిటినీ భారత్ దురాక్రమణగా పరిగణిస్తున్నదనీ దానికొక పరూఢాభమనీ, అది దురాక్రమణను భారీ చేయించటమేనని శ్రీ మీనన్ అన్నారు. దీనికి అవసరమైన పాదక సంపత్తి అనుకూలమైన కాలంలో రావాలని శ్రీ మీనన్ అన్నారు.

నౌకాదళంలో ప్రమోషన్ విషయంలోవచ్చిన విమర్శలకు సమాధానమిస్తూ రక్షణశాఖమంత్రి నియంత్రణలకు వ్యతిరేకంగా ప్రమోషన్లు జరిగాయనటం పొరపాటని అన్నారు. అత్యున్నతాధికారుల నియామకం విషయంలో అధికారులు సేకాశ మంత్రిమండలి ఉద్యోగ నియామక సంఘాన్ని కూడ సంప్రతించటం జరుగుతుందని శ్రీ మీనన్ వివరించారు.

ఉద్యోగ నియామకాలను గురించిన పత్రాలను రాష్ట్రపతికి కాబాలంటే సమర్పించగలమని శ్రీ మీనన్ అన్నారు.

రక్షణ పాముగ్రి ఉత్పత్తులనుగురించి ప్రస్తావించి ఉత్పత్తిని కొద్ది తగ్గించటం పెంచటం ఎంతైనా అవసరమనీ, విస్తృత కార్యక్రమం శాస్త్రీయ రంగంలోనూ, ఉత్పత్తి రంగంలోనూ కూడ జరిగితే మనం అనుకుంటున్న అత్యవసరస్థితి నిర్వచిపడ్డాడు దాని పెదుర్కొ వచ్చునని శ్రీ మీనన్ అన్నారు.

జమ్మూ-కాశ్మీర్ ప్రాంతాలలో పాకిస్తాన్ ఒప్పిన హింసా విధ్వంసచర్యలను వివరించి శ్రీ మీనన్ భారతదళాలకు తరువిధమైన ఆయుధ పరికరాలను సమకూర్చవలసి ఉందని అన్నారు.

గోవా, కాంగో, గాజా, ఇండోనేషియాలలో భారతి పాయుధదళాలు చేసిన కృషిని శ్రీ మీనన్ అభినందించారు.

నౌకాదళాన్ని అలక్ష్యం చేస్తున్నారని కొందరు సభ్యులు చేసిన విమర్శలకు సమాధానమిస్తూ శ్రీ మీనన్ రక్షణ శాఖలో నౌకా విభాగం చారిత్రక కారణాలవల్ల, ప్రాధాన్యతలను బట్టి చిన్న విభాగం అని అన్నారు. గత సంవత్సరం నౌకా విభాగపు బడ్జెట్ 25.78 కోట్లు అయితే యీ ఏడు 24.42 కోట్లు మాత్రమేనని, దానికి కారణం అత్యంతావశ్యకం తో కూడిన నౌకాదళపు డాక్ యార్డ్ పూర్తి కావటమేనని, విమానవాహక నౌకకు సంబంధించిన డిస్ట్రాయర్ల నిర్మాణం మజగాన్ డాక్ యార్డ్ లో ప్రారంభం కావలదనీ, నౌకా నిర్మాణానికి సంబంధించిన యితర కార్యక్రమాలు కూడ ఉన్నాయనీ శ్రీ మీనన్ అన్నారు. గోవా భారత్ లో లీనంకావటంవల్ల మరో రేవు చేతికొచ్చిందనీ దానివిషయం పరిశీలిస్తున్నామనీ ఆయన అన్నారు.

రక్షణశాఖ అధికారుల నివాస వసతులు కల్పించటానికి ఈ ఏడు 28.81 కోట్లు కేటాయించినట్లు ఆయన వెల్లడించారు.

పాయుధదళాలలోని వివిధ ఉద్యోగాలు వివిధ రాష్ట్రాలకు చెందిన వారి మధ్య న్యాయంగా పంపిణీ జరుగుతున్నాయని ఆయన అన్నారు.

పాయుధదళాలలో అధికారుల కొరత ఉందనీ, దానికి కారణం చేతనాలు ఆంగ్లేయుల హయాంలోవలె ఆకర్షణీయంగా లేకపోవటమేనని, అప్పటి ఆసేవ ఆక్రమణ కుద్దేశింపబడినదై ఇప్పుడది కేవలం ఒక ప్రజాస్వామ్య శక్తి అనీ, అంతేకాక గతంలో తక్కువగా ఉన్న యితర శాఖలలోని జీతాలు యిప్పుడు పెరుగటం కూడ ఒక కారణమనీ శ్రీ మీనన్ వివరించారు.

శ్రీ మీనన్ సమాధానం యిచ్చినతరువాత పద్దులను ఆమోదించారు.

బెర్లిన్ పై రష్యారాయబారితో చర్చలు విఫలం: రస్క్ వెల్లడి

"నాటో" మంత్రులతో సమాలోచనల ఏర్పాటు

వాషింగ్టన్, జూన్ 1:

అమెరికా విదేశాంగమంత్రి శ్రీ డీన్ రస్క్, సోవియెట్ రాయబారి శ్రీ డోబ్రినిన్‌కు నాల్గవవిడత జరిగిన సంప్రతింపులలో నయితం బెర్లిన్ సమస్యపై పాశ్చాత్యమిత్రరాజ్యాలమధ్య చర్చలకు న్యాయమైన ప్రాతిపదిక రూపొందలేదని అభిజ్ఞవర్గాలు నిన్న నిక్కడ తెలియజేసినవి.

రెండుగంటలసేపు జరిగిన ఈ సమావేశంపై ఉభయపక్షాలూ ఏమీ చెప్పడం లేదు. అనంతరం అమెరికా ప్రతినిధి ఒక ప్రకటనచేస్తూ అమెరికా, రష్యాల వైఖరులు మరింత స్పష్టమైనవని వెల్లడించారు.

రస్క్ వ్యాఖ్య

శ్రీ రస్క్ విలేఖరులతో ముచ్చటిస్తూ బెర్లిన్ సమస్యకు సంబంధించిన ముఖ్యాంశాలపై ఎటువంటి అభివృద్ధి లేదని చెప్పారు.

అయితే, సోవియెట్ ప్రభుత్వంతో తిరిగి చర్చలు జరుగగలవని తాను నాశిస్తున్నానన్నారు. ఉత్తర అట్లాంటిక్ రక్షణ వ్యవస్థ మంత్రిమండలి సమావేశాలలో చర్చించబడిన అంశాలపై విదేశాంగ మంత్రులలో తానింకా చర్చించవలసి వున్నదని కూడా ఆయన అన్నారు.

కాన్సాస్ రాష్ట్రంలో శ్రీ రస్క్ కాన్సాస్ వెళ్ళనున్నటు ఇంతకుముందు అమెరికన్ అధికారులు అన్నారు.

'ఇజ్వెస్తియా' సూచన

మాస్కో, మే 31: కాలం మించి పోకమునుపే పాశ్చాత్యరాజ్యాలు బెర్లిన్‌పట్ల తమవైఖరి మార్చుకోవడం మంచిదని సోవియెట్ ప్రభుత్వ పత్రిక 'ఇజ్వెస్తియా' సూచించింది. పశ్చిమ బెర్లిన్‌లో పాశ్చాత్యరాజ్యాల ఆక్రమణ సౌకర్యాలను పొంచివ్వడమ నేది సరుగదని, తూర్పుజర్మనీతో శాంతి ఒప్పందం జరిగిందీలేనే పాశ్చాత్య రాజ్యాలు తమ కిష్టమైనా కాకపోయినా తూర్పుజర్మనీ సార్వభౌమాధికారాన్ని అంగీకరించి తీరవలసిందేనని విశదపరచింది.

ప్రయత్నం ఫలించకపోతే ఇంకా తీవ్రమైన సమస్యలు ఉత్పన్నం కావలవు.

వాణిజ్యం: సమస్త దేశాలకు కలిపి వాణిజ్యసంస్థ నెలకొల్పడం విషయమై చర్చించేందుకు ప్రపంచ మహాసభ యేర్పాటుకావ్యాలనే కృష్చేవ్ సూచన అమెరికాకు సమ్మతికరం కాదు.

అణ్వస్త్రాలు: మరికొన్ని దేశాలు అణ్వస్త్రాలు పొందగలగడం అమెరికాకు ఇష్టంకాదు. ఎక్కువదేశాలు అణ్వాయుధాలు కలిగివుంటే అంతర్జాతీయ అజమాయిషీ కష్టమౌతుంది. అంతర్జాతీయ అణుశక్తిదళి నిర్మాణం గురించి ఉత్తరఅట్లాంటిక్ రక్షణవ్యవస్థతో అమెరికా చర్చిస్తున్నది.

ఆదాయపు పన్నులో ముదరా

మనం చెల్లించే జీవిత భీమా ప్రీమియములమీద, ప్రావిడెంట్ ఫండుకి జమకట్టే మొత్తంమీద ఆధారపడి ఆదాయపు పన్నుమీద ముదరా ఇచ్చినట్లే ఈ 10 సంవత్సరాల, 15 సంవత్సరాల ఎకౌంటులో వుంటే డిపాజిట్లనుసరించి, ఆదాయపు పన్నులో ముదరా ఇస్తారు; అయితే, ఈ ఎకౌంటు మొత్తం పరిమితి రూ. 10,000, లేక ఆదాయములో నాల్గవ వంతు (ఏది తక్కువైతే అది) మాత్రమే వుండాలి.

పన్ను లేని వడ్డీ

10 సంవత్సరాల, 15 సంవత్సరాల ఎకౌంట్లలో డిపాజిట్ చేసిన సొమ్ము పైన 3.8, 4.3 శాతం చక్రవడ్డీ లభిస్తుంది; ఈ వడ్డీపైన ఆదాయం పన్ను వుండదు.

ఇతర వివరాలు మీకు సమీపములో వుండే పోస్టాఫీసు సేవింగ్స్ బ్యాంకి నుండి పొందవచ్చును.

5 సంవత్సరాల/10 సంవత్సరాల/మరియు 15 సంవత్సరాల కొత్త ఎకౌంట్లద్వారా

గడువు డిపాజిటు పొదుపు పథకంలో మీ సొమ్మును నాగా లేకుండా పొదుపు చేసుకోండి

జాతీయ పొదుపు ఉద్యమ సంస్థ

DA - 62/136

కొత్తగా ప్రవేశపెట్టబడిన 15-సంవత్సరాల గడువు డిపాజిటు పొదుపు పథకం

96
1 14
20624
37 44 49
90 91 92
03 05
21 22
93

1962 జూన్ 1 వ తేదీనుండి నెలకు రూ. 300 గరిష్ఠ పరిమితివరకు డిపాజిటు చేసుకోనడానికి వీలుగా 15 సంవత్సరాల ఎకౌంటు ప్రవేశపెట్టబడింది. ప్రస్తుతం వుండే 10 – సంవత్సరాల ఎకౌంటులో డిపాజిట్ చేసుకొనే గరిష్ఠ పరిమితి కూడా పై తేదీ నుండి రూ. 200 కి పెంచబడింది.

ఆదాయపు పన్నులో ముదరా

మనం చెల్లించే జీవిత భీమా ప్రీమియములమీద, ప్రావిడెంట్ ఫండుకి జమకట్టే మొత్తంమీద ఆధారపడి ఆదాయపు పన్నుమీద ముదరా ఇచ్చినట్లే ఈ 10 సంవత్సరాల, 15 సంవత్సరాల ఎకౌంటులో వుంటే డిపాజిట్లనుసరించి, ఆదాయపు పన్నులో ముదరా ఇస్తారు; అయితే, ఈ ఎకౌంటు మొత్తం పరిమితి రూ. 10,000, లేక ఆదాయములో నాల్గవ వంతు (ఏది తక్కువైతే అది) మాత్రమే వుండాలి.

పన్ను లేని వడ్డీ

10 సంవత్సరాల, 15 సంవత్సరాల ఎకౌంట్లలో డిపాజిట్ చేసిన సొమ్ము పైన 3.8, 4.3 శాతం చక్రవడ్డీ లభిస్తుంది; ఈ వడ్డీపైన ఆదాయం పన్ను వుండదు.

ఇతర వివరాలు మీకు సమీపములో వుండే పోస్టాఫీసు సేవింగ్స్ బ్యాంకి నుండి పొందవచ్చును.

5 సంవత్సరాల/10 సంవత్సరాల/మరియు 15 సంవత్సరాల కొత్త ఎకౌంట్లద్వారా

గడువు డిపాజిటు పొదుపు పథకంలో మీ సొమ్మును నాగా లేకుండా పొదుపు చేసుకోండి

జాతీయ పొదుపు ఉద్యమ సంస్థ

DA - 62/136

టునీసియాలోని 10 వేల మంది ఆల్జీరియన్ కాందిశీకులు

తొలి జట్టు స్వదేశానికి పయాణం

ట్యునిస్ మే 31: టునీసియాలో తలదాచుకుంటున్న ఆల్జీరియన్ కాందిశీకులు 120000 మందిలో మొదటి జట్టు వంద మందీ నిన్న టునీసియానుండి ఆల్జీరియాలోని స్వగృహాలకు బయలుదేరి వెళ్ళారు.

ఈ జట్టు మధ్య టునీసియాలో ఉన్న హైద్రా పట్నం నుండిలారీలలో తమగ్రామమైన గారాయేకు వెళ్ళారు. తక్కిన జట్లు కూడా తమతమ గ్రామాలకు త్వరలోనే బయలుదేరి పోగలరని తెలుస్తున్నది. మొత్తం కాందిశీకులు ఆల్జీరియాలోని తమతమ గృహాలకు చేరుకునేసరికి మరో రెండు నెలలు పట్టగలదని భావిస్తున్నారు.

మద్యపానంచేసే ప్రభుత్వోద్యోగులు

ప్రభుత్వ పరిశీలన

న్యూఢిల్లీ, మే 31: కొన్ని పరిస్థితుల్లో ప్రభుత్వోద్యోగులు మద్యం సేవించటాన్ని గుప్తంగా పరిగణించే సమస్యను కేంద్రప్రభుత్వం రాష్ట్రప్రభుత్వాలతో సంప్రతిస్తున్నదని నేడు లోక్ సభలో జాతీయాంగ శాఖ సహాయమంత్రి, శ్రీ బి. ఎన్. దాతార్ వెల్లడిచేశారు.

ఈ విషయంగా కేంద్ర మద్యపాన నిషేధసంఘం చేసిన సిఫారసు రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియచేయబడినట్లు వారు ఒకప్రశ్నకు జవాబిచ్చారు.

దేశంలో మద్యనిషేధం పూర్తిగా అమలుచేయబడనిపక్షంలో ఈ సిఫారసు ఆచరణాయోగ్యంకాదని వ్యక్తిగత అభిప్రాయాలనుబట్టి చీకాకును కలిగిస్తుందని శ్రీ దాతార్ అన్నారు.

ఈ సిఫారసుపై తదనిర్ణయం తీసుకున్నాక ఈ విషయాన్ని పరిశీలిస్తామని శ్రీ దాతార్ జవాబిచ్చారు.

సిల్వర్ ఎక్సైడ్

Exide

Silver Exide

మద్రాసు, ఆంధ్ర, కేరళ & మైసూరు రాష్ట్రములకు ప్రధాన యోజకులు:
ది జనరల్ ఎలెక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా ప్రైవేట్ లి., మద్రాసు-2.
బ్రాంచీలు: కోయంబత్తూరు, బెంగుళూరు, సికింద్రాబాదు.

'అనాసిన్'

అందలి నాలుగు ఔషధములతో నొప్పి నివారణకు చాలా మేలైనది

1. అనాసిన్ నొప్పిని అతివేగముగా నివారించును. అనాసిన్, వైద్యుని సురక్షితమైన పరిశోధన నిర్ణయమువలె వైజ్ఞానికంగా కూర్చబడిన అందలి నాలుగు మందులతో, తల నొప్పి, జలుబుతో, జ్వరము, పళ్లు నొప్పి, ఒళ్లు నొప్పులను అతి వేగముగాను, పూర్తిగాను, నివారించును.
2. అనాసిన్ నరముల బోట్లను శమనపరచును. అనాసిన్ నరముల విగుపును దాలగుణవంతంగా వర్ధలించి మీకు హాయిగా విశ్రాంతి నిచ్చును.
3. అనాసిన్ వీరవమును పోగొట్టును. అనాసిన్ నొప్పి అవంతరం తడుచుగా వంతవింత వీరవమును పోగొట్టును.
4. అనాసిన్ జ్వరమును తగ్గించును. అనాసిన్ సూత్రమందు క్వినైన్ చేర్చబడుటవల్ల అది జ్వరమును తగ్గించ దగిన వంపూర్ణ మిశ్రమమైయున్నది.

ఆరోగ్యకరంగా నీలు చేయుటకు నట్టి సెలోఫేన్ ప్యాకెట్‌లో లభించును.

2 మాత్రలు
15 న॥పై॥ మాత్రమే

Registered User: GEOFFREY MANNERS & CO. LIMITED

E.44-7Bm

టెండరు నోటీసు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యుచ్ఛక్తి శాఖ

ఎగువ సీలేరు హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీము

యీ క్రింద సుదర్శనంపబడిన పనులకు సీలువేసిన టెండర్లు, శ్రీ సూపరింటెండింగు ఇంజనీరు, ఎగువ సీలేరు హైడ్రో ఎలక్ట్రిక్ స్కీము, సీలేరు, విశాఖపట్టణములోనూ వారికి 25-6-62 మధ్యాహ్నము 3 గంటల వరకు పంపవచ్చును.

వరుస నెం.	పనియొక్క పేరు	ఎస్టిమేటు మొత్తము	ధరావత్తు సొమ్ము	టెండరు పెట్టుఖరీదు
1.	గుంటవాడ అనకట్ట పునాదుల త్రవ్వుటలు	రు. 3,66,000	రు. 9,150	15-30

పై సుదర్శనంపబడిన పనులు అనకట్టబద్ధ జరుగును. సదరు అనకట్ట విశాఖపట్టణములోనూ, నర్సీపట్నం రోడ్డు రైల్వేస్టేషనుకు సుమారు 100 మైళ్ళు గలదు.

టెండరు పెట్టదలచువారు పై సుదర్శనంపబడిన ధరావత్తు సొమ్ము శ్రీ సూపరింటెండింగు ఇంజనీరువారి, ఈ క్రింది ఖాతాలో జమకట్టవలెను. నిర్ణయింపబడిన టెండరుదారుడు టెండరు మొత్తముపై 5% సొమ్మునందు లోగడ కట్టినధరావత్తు సొమ్ముపోను మిగిలినసొమ్ము ఎగ్రిమెంటుకు పూర్వము కట్టవలెను. 'Revenue deposits to the Credit of the Superintending Engineer, Sileru Hydro Electric Scheme, Sileru'

ఏ టెండరుదారుడైనను G. O. M. S. No. 3094 P. W. D. తేదీ 25-11-'57 ననుసరించి చీఫ్ ఇంజనీరు, ఎలెక్ట్రిసిటీ ప్రాజెక్టు వారి ఖాతాలో రూ. 50,000/- డిపాజిట్లు చేసినచో సదరు టెండరుదారుడు టెండరు ధరావత్తు క్రింద 1% మాత్రము కట్టవలసి వుండును.

టెండరు పెట్టు ఖరీదు ప్రభుత్వ బ్యాంకులోగాని, ప్రభుత్వ ట్రెజరీలోగాని, సబ్ ట్రెజరీలోగాని, లేక యీ ఆఫీసునందుగాని యీ క్రింది ఖాతాలో జమకట్టవలెను.

"P.W. III— other Remittances - Receipts on account of Superintending Engineer, Sileru Hydro Electric Scheme, Sileru, Vizag District.

టెండరు పెట్టు ఖరీదు ఏ పరిస్థితులలోగాని వాపసు చేయబడదు. టెండరు పెట్టు 2-6-62 తేదీనుండి యీ ఆఫీసునుండిగాని, విశాఖపట్నం బ్రాంచిఆఫీసునుండిగాని, చీఫ్ ఇంజనీరు, ఎలెక్ట్రిసిటీ ప్రాజెక్టు, ఖైరతాబాదు, హైదరాబాదు-4, నుండిగాని పొందవచ్చును.

ఏ ఇతర విషయములు తెలుసుకొనదలచినను యీ ఆఫీసునుండి ఆఫీసు పనివేళలు కాలములో తెలుసుకొనవచ్చును.

Telegrams:
SEELENCER
Chintapalli
SEELENCER
Visakhapatnam-2.

(సం) కు. రామబ్రహ్మం,
సూపరింటెండింగు ఇంజనీరు,
ఎగువ సీలేరు హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీము.

గంటల పంచాంగం

శ్రీశుభకృన్నామసంవత్సరం వైశాఖబహుళఅమావాస్య శనివారం

కృష్ణపై రైల్వేవంతెన

కృష్ణమీద విజయవాడవద్ద రెండో రైల్వే వంతెనకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. విజయవాడ పెద్ద జంక్షను అవడంవల్ల, అటు కలకత్తానుంచి ఇటు ఢిల్లీనుంచి వచ్చే రైళ్లు దక్షిణ దేశంలో ప్రవేశించడానికి విధిగా కృష్ణను దాటవలసిన అవసరం వున్నందువల్ల, స్వాతంత్ర్యం అనంతరం రవాణా అధికం కావడంవల్ల ఈ వంతెన అవసరమైంది. అంతేగాని ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిఅంటే ప్రేమచేత ఈపని జరుగుతున్నదని మాత్రం అనుకోకూడదు.

రైల్వే శాఖకు నిజంగా ఆంధ్రప్రదేశ్ మీద అభిమానం వుండివుంటే, ఈ రాష్ట్రం అవసరాలనుకూడా దృష్టిలోపెట్టుకొని రైల్వేల అభివృద్ధి ప్రణాళికలను రచిస్తూవుండినట్లయితే కేంద్రాధిపతులు ధనాభావాన్ని ఒకసారుగా చూపించడమ్మ 4 సరిగేదికాదు. వందల కోరిండ జరుగుతున్న రైల్వే అభి0 11 20 క్రమాలలో ఈ 6 కొట్ల 7 63 64 లే కన్పించక పోయినాయా? 81 80 2 08 కే రైల్వే వారు ఆంధ్రప్రదేశ్ 5 5 చూపుతున్న అనాదరాన్ని 7 సార్లు పేర్కొనడం జరిగింది. ఇప్పుడు ముఖ్యమంత్రికూడా అదే అన్యాయాన్ని గూర్చి ప్రసంగించడం గమనించదగిన విషయం.

ఆంధ్రప్రదేశ్ లో రైల్వే కార్యక్రమం ఏమన్నా సాగుతున్నది అంటే, అది ఆంధ్రదేశం అవసరాలనుబట్టిగాక ఉత్తర, దక్షిణ భారతదేశాల అభివృద్ధి దృష్ట్యా సాగుతున్నది. అనగా ఈ కార్యక్రమానికి ఒక ప్రత్యేకత ఏమీలేదు. ఇది ఒక "ఫీడర్ లైను"వంటి కార్యక్రమం. ఇట్టి కార్యక్రమంవల్ల ఆంధ్రదేశం సమగ్రంగా అభివృద్ధిచెందడానికి అవకాశం ఏర్పడుతుందని ఎవరు భావించడంలేదు.

ఆంధ్రప్రదేశ్ లో రవాణా రద్దీఎక్కువ అవుతున్నదికాబట్టి ఈ వంతెన అవసరం అయినా ఈ రద్దీని తగ్గించడానికి ముఖ్యమంత్రి కోరినట్లు కొత్త రైలు మార్గాలనుకూడా నిర్మించవలసి వుంటుంది. అంతేగాక, ప్రయాణీకుల రద్దీ తగ్గించేందుకు ఎలక్ట్రిక్ రైళ్ళనుకూడా నడిపించవలసి వుంటుంది. అంటే ఇటువంటి వంతెనల నిర్మాణమాత్రంచేత, మీటర్ గేజ్‌ను బ్రాడ్ గేజ్‌లుగా మార్చడం చేతమాత్రం, తమ పంతాన్ని నెరవేర్చుకొని రైల్వేల అభివృద్ధి పరుస్తున్నట్లు ఆంధ్రులు ఎప్పుడూ భావించరు. ఆంధ్రకు కొత్త రైలుమార్గాలు అవసరం; ముఖ్యమంత్రి అన్నట్లు, ఇప్పుడు జరుగుతున్న కొన్ని మార్గాల మార్పుల్లో బందరు రేవుకు, రాయలసీమకు వున్న సంబంధాన్ని త్రుంచివేయడం జరుగుతున్నది. ఇది ఎంతవరకు సబబో కూడా "అభివృద్ధి" కార్యక్రమ నిర్ణేతలు ఆలోచించినట్లు కన్పించదు. కాబట్టి ఇకముందైనా రైల్వే అభివృద్ధి కార్యక్రమాలను నిర్ణయిస్తున్నప్పుడు, దేశం అవసరాలతోపాటు రాష్ట్రాల అవసరాలనుకూడా అనుసంధానం చేసి, వెనకబడివున్న రాష్ట్రాల విషయంలో ఇప్పటికన్నా ఎక్కువశ్రద్ధ చూపించవలసి వుంటుంది.

ఆంధ్రపత్రిక

ఒకరోజేయని యిసరించిన పరపర భుజియము తన మనంబున కగు దా పొరుటకు నవి పేయరునికి పరాయణము పరమధర్మపదములు తెల్లన్. (మహాభారతము)

హైదరాబాద్, మే 31: ఎక్సయిజు శాఖామంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు జూన్ 3 వ తేదీన విమానం మీద బయలుదేరి ఢిల్లీకి వెడతారు. 8 వ తేదీ ఉదయానికి తిరిగి వస్తారు.

'తక్కువదరకు ఆహార పదార్థాలు విక్రయించాలి'

రాష్ట్ర ఎస్. జి. టి. సంఘ విజ్ఞప్తి

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, మే 31: ఆహార పదార్థాల ధరలను అదుపులో పెట్టడం కొనితన జూనియర్ గజిటెడ్ ఉద్యోగులకు వాటిని తక్కువధరలకు విక్రయించడం కాని చేయడానికి రాష్ట్రప్రభుత్వం పూనుకోవాలని ఆంధ్రప్రదేశ్ జూనియర్ గజిటెడ్ ఉద్యోగుల సంఘం విజ్ఞప్తి చేసింది.

మూడురోజులపాటు జరిపిన సమావేశం నిన్న యిక్కడ ఆఖరయింది. పత్రికలకు విడుదలచేసిన తీర్మానంలో ఆహారధాన్యాలు అత్యావశ్యక వస్తువుల ధరల పెరుగుదలతోపాటు జీవనవ్యయం కూడా పెరిగింది కాబట్టి దానితోపాటుగా జూనియర్ గజిటెడ్ ఉద్యోగులకు మంజూరుచేసే కరువుభత్యాన్నికూడా పెంచాలని విజ్ఞప్తిచేశారు. కేంద్ర ఉద్యోగులకు పెంచిన స్థాయిలోనే రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల కరువు భత్యాన్నికూడా పెంచాలని కోరారు.

మరొక తీర్మానంలో 1958, 1961 లలో కూర్పుచేసిన జీతాలస్కేళ్ళల్లో వున్న లోపాలను సవరించేందుకు పెంటనే ఒక దర్యాప్తు సంఘాన్ని నియమించాలని అధ్యర్థించాయి. ఉద్యోగుల సంఘం తరఫున ఆశోక ప్రతినిధి సంఘాలు ఈవిషయమై ప్రభుత్వానికి విజ్ఞప్తులపై విజ్ఞప్తులు చేసినప్పటికీ, ప్రభుత్వం ఇంతవరకు తన నిర్ణయాన్ని వెల్లడించకపోవడం శోచనీయమని తెలిపారు. ఈ విషయంలో ప్రభుత్వం ఉద్యోగులకు న్యాయం చేకూర్చగలదని ఆశిస్తున్నామన్నారు.

ప్రభుత్వం ప్రస్తుతం ఉద్యోగులకొరకు నిర్వహిస్తున్న 'పర్సనల్ ఫైల్సు' ఇకముందు కొనసాగించకుండా ఆపివేయాలని, అందుకు బదులుగా 'యోగ్యతా ప్రమాణ నిర్ణాయక' పద్ధతిని ప్రవేశపెట్టాలని, ఉద్యోగులను ఖాయం చేసేందుకు సంబంధించిన నియమ నిబంధనలను మార్చాలని సూచించారు. ఇప్పుడున్న నిబంధనలు ఉద్యోగులకు చాలా ఇబ్బందిగా వున్నవని తెలిపారు. ఉద్యోగుల ప్రమోషన్ నిబంధనలకు దర్యాప్తుచేసిన విచారణసంఘం యొక్క నివేదికను ప్రభుత్వం త్వరగా ప్రచురించాలని కోరారు.

గృహనిర్మాణ భీమా పథకాన్ని అమలు చేయాలనికోరారు. 8 వేలకు భీమాచేసిన ఉద్యోగులందరూ గృహాలు నిర్మించుకోడానికి పాలసీ మొత్తం సొమ్మును సమంగా ఋణాన్ని పొందవచ్చు. భీమావ్యాపారం పెంపొందడమేగాక, ఇళ్ళ సమస్య కూడా తీరుతుందని తెలిపారు.

మద్రాసు, రాజస్థాన్, రాష్ట్రాలలోలాగే జూనియర్ గజిటెడ్ ఉద్యోగుల పిల్లలకు చదువుకు వెళ్ళడానికి గాను బస్సు లేకుండా ఋణాలను మంజూరు చేయించాలని, ఉన్నత విద్యకు తమపిల్లలను పంపడానికి ఉద్యోగులకు స్తోమతలేదనీ విషయంచేత పిల్లలించ సవరణలేదని తెలియజేశారు.

ఈ సంవత్సరం జరిగిన మహాసభలో ఉద్యోగుల సంఘంవారు 'పనిపద్ధతులు—పునర్విమర్శన, సంస్కరణ' అనే విషయంపై సదస్సును ఏర్పాటుచేశారు. ఈ క్రింది విషయాలపై మూడు విచారణ సంఘాలు నియమింపబడినవి. (1) పనిపద్ధతులు (2) పరిపాలనాశాస్త్రము, (3) కోడ్స్, మాన్యువల్స్ ఈ సంఘాలు 29, 30 తేదీలలో సమావేశమయినవి.

రాష్ట్ర జూనియర్ గజిటెడ్ ఉద్యోగుల వార్షిక మహాసభ 1962 సంవత్సరానికి ఈ క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకొన్నది. అధ్యక్షులు ఎ. శ్రీరాములు, సహాయ అధ్యక్షులు: శ్రీ జె. పి. రాజారావు, ఉపాధ్యక్షులు: శ్రీయుతులు వి. ఎ. కామకృష్ణారావు, ఎస్. మహబూబ్, ప్రధాన కార్యదర్శి: పి. పద్మనాభయ్య. కోశాధికారి: శ్రీ శ్రీపతిరావు. కార్యదర్శి: శ్రీ ఎస్. రాజగోపాల్. సంయుక్త కార్యదర్శులు: శ్రీయుతులు కె. వి. సుబ్బారావు, ఎస్. వీరాంజనేయులు.

జెనీవా అంతర్జాతీయ కార్మిక సంస్థ సభ

శ్రీ జగన్నాథరావు జెనీవాకు ప్రయాణం

హైదరాబాదు, మే 31: భారత ట్రేడ్ యూనియన్ సంస్థ ఆంధ్ర విభాగం అధ్యక్షుడు శ్రీ వి. జగన్నాథరావు రేపు బొంబాయికి బయలుదేరి వెళ్లారు. బొంబాయినుండి జెనీవాకు వెళ్తారు. జూన్ 6 నుండి జెనీవాలో ప్రారంభమయ్యే అంతర్జాతీయ కార్మిక సంస్థ సమావేశంలో పాల్గొనే 11 సభ్యుల భారత ప్రతినిధి వర్గంలో వారొకరు.

ఈ సమావేశంలో పాల్గొన్నాక శ్రీ జగన్నాథరావు జెనీవాలో జరిగే ప్రారంభమయ్యే ట్రేడ్ యూనియన్ అంతర్జాతీయ సంస్థ సమావేశంలో భారత కార్మిక ప్రతినిధిగా పాల్గొంటారు.

అనంతపురం నీటి సరఫరా పథకం

అమలుకు బు. కోలు: మున్సిపాలిటీ డైరెక్టరు శ్రీ ఎం. బి. పబ్బీర్ హామీ

అనంతపురం, జూన్ 1: అనంతపురం నీటిసరఫరా పథకం అమలుకు, రాజేంద్ర హైస్కూలు నూతనభవన నిర్మాణానికి అవసరమైన బుడ్జాలను పురపాలక సంఘం పొందటానికి సహకరించడానికి మున్సిపల్ పరిపాలనాశాఖ డైరెక్టరు శ్రీ మొహమ్మద్ పబ్బీర్ హామీ యిచ్చారు.

శ్రీ పబ్బీర్ గతమాసం 26 వ యిక్కడికి వచ్చి మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించారు.

తిరిగి ప్రతిఫల మొచ్చేపనులు చేయించడంద్వారా పురపాలక సంఘం రాబడి పెంపొందించుకోవాలని శ్రీ పబ్బీర్, మున్సిపల్ కౌన్సిలర్లకు సూచించారు. తరువాత పురపాలక సంఘాధ్యక్షులు, కమిషనరు శ్రీ సయ్యద్ హుస్సేన్, మున్సిపల్ వైస్ అధ్యక్షుడు, ఇంజనీర్ బాబ్లి బస్సుస్టాండును, ప్రస్తుతి కేంద్రం, మ్యూనిసిపల్, రిజర్వాయర్ లను చూచారు.

మరునాటిదినము ఉదయం శారదా బాలికోన్నతి పాఠశాల, గాంధీపార్కు, న్యూటౌన్ పార్కు, రాజేంద్ర మున్సిపల్ హైస్కూల్ లను సందర్శించి, వాటిని క్రమంగా నిర్వహిస్తున్నందుకు సంతోషాన్ని వెల్లడించారు. మున్సిపల్ కృష్ణిని మెచ్చుకుంటూ, పార్కులకు సౌకర్యాలు కల్పించవలెనని చూపుతున్న శ్రద్ధకు కమిషనర్ శ్రీ పబ్బీర్ అభినందించారు. పురపాలక సంఘానికి మరింత ఆదాయం సంపాదించడానికి గాను బస్సుస్టాండ్ లో షాపుల భవనాలు నిర్మించాలని మున్సిపల్ పరిపాలనాశాఖ డైరెక్టరు సూచించారు. ఇందుకుగాను కూడా బుణాలు పొందడంలో పురపాలక సంఘానికి తోడ్పడగలమని చెప్పారు. (స్వ. వి.)

పట్టణాల అభివృద్ధికి ప్రభుత్వం సహాయపడదు

ఖమ్మం పురపాలకసంఘ సన్మానసభలో మంత్రి శ్రీ ఎ. సి. స్పష్టీకరణ

భయపడకుండా కొత్తపన్నులు విధించాలని సలహా

(స్వకీయ విలేఖరి)

ఖమ్మం, మే 30: "పురపాలక సంఘాలు, ప్రజలనుండి పన్నులు వసూలు చేయటంద్వారానూ, ప్రభుత్వం నుండి అప్పు పొందడం ద్వారానూ మాత్రమే స్వయం సమృద్ధిని సాధించుకోవాలిగాని, ప్రభుత్వంనుంచి ఉచిత సహాయం, గ్రాంటు పొందడం అనేది జరగరాదు. పట్టణాలలో వసతుల నిమిత్తం ఆర్థిక సహాయం చేయడం అన్నది ప్రస్తుత ప్రభుత్వ విధానం కాదు. అలాంటి ఆశలు పెట్టుకోకుండా, భయపడకుండా పన్నులు వేసి, మంచి అభివృద్ధి పనులు నిర్వహించుకోవాలి" అని స్థానిక స్వపరిపాలన, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ఖమ్మం పురపాలకసంఘం వారికి ఘంటాపథమైన సలహా యిచ్చారు.

శ్రీ సుబ్బారెడ్డి గతరాత్రి యిక్కడికి విచ్చేసిన సందర్భంగా, నేటి ఉదయం ఖమ్మం పురపాలక సంఘం పక్షాన వారికి పౌర సన్మానం జరిగింది. పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ చిర్రావూరి లక్ష్మీ నర్సయ్య సన్మానపత్రం సమర్పిస్తూ, ఖమ్మంలో మంచినీటి వసతికీ, విద్యుచ్ఛక్తి రేట్లు తగ్గింపుకూ, ప్రభుత్వం సహాయపడాలనీ, విద్యుచ్ఛక్తి శాఖవారు పురపాలక సంఘం మీద బాకీ తేల్చి చూపిస్తున్నారు. 79000/— లు రద్దు చేయించాలనీ కోరారు.

దీనికి మంత్రి శ్రీ సుబ్బారెడ్డి ఇలా అన్నారు:

"మరికొన్నిటలు పీకించి కొత్తవి ఏర్పాటుచేసే కార్యక్రమం కంటే వాటిని క్రమబద్ధంచేసి, పారిశుద్ధ్యం నిమిత్తం పురపాలకసంఘాలు తగినశ్రద్ధ కలిగించే బాగుంటుంది. పన్నులు వేయదల్చుకున్నప్పుడు ఒక్కసారిచేసే లాభం వుండదు. పన్నులు వేయటానికి భయపడరాదు. కొని, చేసినవన్నులు వసూలు చేసి, దుర్వినియోగపరచకుండా తగిన అభివృద్ధి నిమిత్తం వ్యయపరిస్తే పౌరుల హామీ తప్పక లభిస్తుందని నా అనుభవం. పన్నులు తగించడం, పునర్విమర్శ చేయడంలో ఆత్రతపడుపాటిం పనికిరాదు. లోపడ యోలావున్నప్పటికీ, ప్రస్తుత ప్రభుత్వవిధానం, పల్లెల అభివృద్ధికే అధిక ప్రాధాన్యతకాని, పట్టణాలకి సహాయం చేయడం జరగదు. పురపాలకసంఘాలు, పన్నులూ, అప్పులద్వారా స్వయంసమృద్ధి సాధించాలి."

"మంచినీటి వసతులకయ్యే ఖర్చుకు వినియోగదారులే భరించటం రధ్యం. గత సంవత్సరం విద్యుచ్ఛక్తి శాఖకు సుమారు కోటి రూపాయల నష్టం వచ్చింది ఈ సంవత్సరం సేను వచ్చి విద్యుచ్ఛక్తి సప్లయిలో కోతపెట్టిస్తున్నానన్నది. అబద్ధం. ఈ నిర్ణయం సేను రాకముందే జరిగింది. అయినా ఈ కోతలైనంతవరకూ సామాన్యుల ఉపయోగానికి బాధాకరం కాకుండా వుండేలానే మాడబడుతున్నది.

విద్యుచ్ఛక్తి రేట్లవిషయం తగ్గించే ఆలోచన చేయవచ్చు. దీనికి విచారణకు ఒక సబ్ కమిటీని వేయాలనుకుంటున్నాం; న్యాయమైన వసతులూ, మంచినీటి వసతులకు సప్లయి విషయంలో రేట్లు తగ్గించడం సబబుకాదన్నకాని, విలాసం, సుఖంనిమిత్తం విద్యుత్తును ఉపయోగించేవారికి అధిక రేట్లు అంటగట్టినా అన్యాయం వుండదేమో?"

ఈ సమావేశం కాక, అప్పటి వచ్చే శాసనసభ సమావేశంలో పురపాలక సంఘ చట్టాల సమన్వయం విలీనీకరణ జరపడానికి బిల్లు ప్రవేశపెడతామన్నారు శ్రీ సుబ్బారెడ్డి.

విశాఖనీటి సరఫరా స్కీము

4½ కోట్ల పథకానికి రాష్ట్రప్రభుత్వ ఆమోదం

హైదరాబాదు, మే 30: విశాఖపట్నం నగరానికి త్రాగే నీటి సరఫరాను ఎక్కువ చేయటానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రు. 4.5 కోట్ల ఖర్చుగల పథకాన్ని ఆమోదించిందని నేడు రాష్ట్ర పురపాలక వ్యవహారమంత్రి, శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య పత్రికా గోష్ఠిలో వెల్లడిచేశారు.

ఈ పథకంక్రింద విశాఖపట్నానికి 30 మైళ్ళ దూరంలోవున్న తాడుపూడిలో ఒక రిజర్వాయిర్ ను నిర్మించి రిజర్వాయిర్ నుండి విశాఖపట్టణానికి గొట్టం మార్గం వేస్తారు.

ఈ పని వచ్చే అక్టోబర్ 2 వ ప్రారంభమై జనవరి 26, 1964 లోగా పూర్తవుతుందని వారు చెప్పారు. విశాఖపట్టణం అభివృద్ధికి ఒక ప్రణాళిక ఏర్పాటు చేయబడుతున్నదని వారు తెల్పారు.

ఢక్కా విద్యార్థుల ప్రదర్శన

పరీక్షలు వాయిదా వేయాలని కోరిక

ఢక్కా, మే 31: బి. ఏ. ఆనర్సు ఎం. ఏ. ప్రిలిమినరీ పరీక్షలకు వెళ్ళబోయే విద్యార్థులు మంగళవారంనాడు ఢక్కా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుని నివాసస్థానం ఎదుటగా ప్రదర్శన జరిపారు. విద్యార్థులు పరీక్షలను వాయిదా వేయాలని కోరుతున్నారు.

విద్యార్థుల అల్లరుల మూలంగా ఈ నెల మధ్యప్రాంతంలో మూసివేయబడిన ఢక్కా విశ్వవిద్యాలయం జూన్ 1 న తెరుచబడనున్నది.

వేంకటేశ్వరుడికి గజదానం

(ఆంధ్రపత్రిక ప్రత్యేక విలేఖరి)

బెంగుళూరు, జూన్ 1: మైసూరు ప్రభుత్వం, తిరుమల-తిరుపతి దేవస్థానానికి 'థాకూర్' అనే తొమ్మిదిసంవత్సరాల వయస్సుగల ఒక మగ ఏనుగును బహూకరించింది. మైసూరు అటవీశాఖ దానిని త్వరలో తిరుపతికి పంపుతుంది.

హిందూ ధర్మాదాయ సంఘం నివేదిక

ప్రభుత్వానికి సమర్పణ

న్యూఢిల్లీ, మే 31: హిందూ ధర్మాదాయ పరిశీలన సంఘం తన నివేదికను యీ ఉదయం న్యాయశాఖకు సమర్పించింది. ఈ సంఘానికి డా॥ సి. పి. రామస్వామిఅయ్యర్ అధ్యక్షులు.

ఈ నివేదిక దాదాపు ఏకగ్రీవంగానే రూపొందింపబడ్డట్లు తెలుస్తున్నది.

ఆగ్రాలో పడగాడ్పులు

ఆరుగురి మృతి

ఆగ్రా, మే 31: మహా ఉద్ధృతంగా విస్తున్న పడగాడ్పులకు ఆగ్రా జిల్లాలో యింతవరకు ఆరుగురు మరణించినట్లు అధికారులు ప్రకటించారు ఈ పడగాడ్పుల మూలంగా పశువులు పక్షుల్లోనుగుల జీవితం మరీ దుర్భరంగా ఉంటున్నది.

మైసూరుముఖ్యమంత్రిగా శ్రీ నిజలింగప్ప

(ఆంధ్రపత్రిక ప్రత్యేకవిలేఖరి)

బెంగుళూరు జూన్ 1: శ్రీ నిజలింగప్ప, ముఖ్యమంత్రి పదవి స్వీకరించటానికి వీలుగా మైసూరు కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి రాజీనామా చేయటానికి కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు అనుమతించిందని పార్టీ నాయకుడు శ్రీ యస్. ఆర్. కాంతి నిన్న సాయంత్రం పత్రికా విలేఖరుల సమావేశంలో వెల్లడించారు. కొత్త నాయకుణ్ణి ఎన్నుకోటానికి యీ నెల 16 వ తారీఖు 21 వ తారీఖు పార్టీ సమావేశం జరుగుతుందని ఆయన చెప్పారు.

జూలైలో శాసనసభా సమావేశాలు జరుగక పోవచ్చునన్నారు.

పదవికి ఎన్నిక జూన్ 3 వ వారంలో

బెంగుళూరు, మే 29: ప్రస్తుత ముఖ్యమంత్రి శ్రీ యస్. ఆర్. కాంతి తమ పదవికి రాజీనామా యివ్వటానికి సంసిద్ధత తెలియచేయటంతో కొత్త ముఖ్యమంత్రిని ఎన్నుకోవటానికి మైసూరు కాంగ్రెసు శాసన పరిషత్తు పక్షం జూన్ 3 వ వారంలో సమావేశం కావచ్చునని నేడిక్కడ లభ్యమైన సమాచారవల్ల తెలుస్తున్నది.

మైసూరు ముఖ్యమంత్రిగా శ్రీ యస్. నిజలింగప్ప ఎన్నికకు నిన్న ఆంధ్ర కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు అధికార పూర్వకంగా ఆమోదం తెల్పిరది.

కొద్ది రోజుల్లో ఈ విషయమై శ్రీ నిజలింగప్ప, శ్రీ కాంతి సంప్రదించుకుని తేదీని నిర్ణయిస్తారు. సమావేశం బహుశా జూన్ 20, లేక 21 వ తేదీల్లో జరుగగలచ్చునని పార్టీవర్గాల ద్వారా తెలుస్తున్నది.

కాంతి వైదొలగటంలో తప్పులేదు:—సంజీవరెడ్డి

హైదరాబాద్, మే 31: శ్రీ నిజలింగప్పకు అనుకూలంగా మైసూర్ ముఖ్యమంత్రి శ్రీ యస్. ఆర్. కాంతి పదవినుంచి వైదొలగటానికి కాంగ్రెస్ అనుమతించటంలో తప్పేమీ లేదని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి నేడిక్కడ పత్రికా విలేఖరులగోష్ఠిలో మాట్లాడుతూ వెలడించారు.

సార్వత్రిక ఎన్నికల్లో ఓడిపోయిన ఒక అభ్యర్థి, ఏదోవిధంగా ఒక ఉప ఎన్నికలో నెగ్గి సంతమ్రాశాన పార్టీ నాయకత్వాన్ని స్వీకరించటానికి అనుమతించటం సత్సంప్రదాయమేనా? అని ఒక విలేఖరి ప్రశ్నించారు.

దీనికి శ్రీ సంజీవరెడ్డి సమాధానం చెపుతూ శ్రీ నిజలింగప్ప ఒక నియోజకవర్గంలో ఓడిపోయిన మాట వాస్తవమేనని, అయితే యితర నియోజకవర్గాలనుంచి ఎన్నిక అయినవారిలో అధిక సంఖ్యాకులు ఆయన నాయకత్వాన్ని వాంఛిస్తున్నారని తెలియజేశారు. మొత్తం రాష్ట్రంయొక్క ధనితత్వాన్ని నిర్ణయించే హక్కు ఒక నియోజకవర్గానికి లేదన్నారు. శ్రీ నిజలింగప్ప ఏకగ్రీవంగా నాయకుడుగా ఎన్నిక కావటానికి అవకాశం ఉన్నదని కాంగ్రెస్ అధ్యక్షుడు అన్నారు.

శ్రీ కాంతి, నిజలింగప్ప మంత్రివర్గంలో చేరుతారని అశిస్తున్నట్లు ఇంకో ప్రశ్నకు ఆయన జవాబిచ్చారు.

లావోస్‌లో మరో పట్నం పాథెట్ లావో బలాల వశం

వియంటియాన్, మే 31: కంబోడియా సరిహద్దుకు పది కిలోమీటర్ల దూరానఉన్న చాన్‌మాయిహాన్‌లెట్ పట్టణం పాథెట్ లావ్ బలాలకు మే 29 వ తేదీన స్వాధీనమైనట్లు లావోస్ రక్షణశాఖ నేడు ప్రకటించింది.

ప్రభుత్వదళాల చేతిలోఉన్న ఈ పట్టణం 24 గంటలపాటు పోరుజరిగిన మీదట పాథెట్ లావ్ బలాల వశమైందనీ, ఈ పోరులో ప్రభుత్వబలాలకు చెందిన ముగ్గురు మరణించారనీ, 7 గురు గాయపడ్డారనీ, పాథెట్ లావ్‌లకు సంబంధించి 20 మంది మరణించగా 15 మంది గాయపడ్డారనీ ఈ ప్రకటన వెల్లడించింది.

గత ఆరువారాలలో పాథెట్ లావ్ బలాలు కంబోడియా సరిహద్దులవద్ద కనిపించటం ఇది రెండవసారి.

పాథెట్ లావో రేడియో వార్తా ప్రసారంచేస్తూ నవవైనా వార్తాసంస్థ ఇచ్చే పోరాటంలో 18 మంది ప్రభుత్వ సైనికులు గాయపడటంకానీ, మరణించటంకానీ జరిగినట్లు వెల్లడించింది.

హనాయిహాయా ప్రాంతంలో జరిగిన వేరొక సంఘర్షణలో వామపక్ష బలాలు దక్షిణ పక్షానికి చెందిన 5 గురు సైనికులను చంపాయనీ, 12 మందిని గాయపరచాయనీ ఈ సంఘటన గత ఆదివారం జరిగిందనీ ఈ వార్తాసంస్థ వెల్లడించింది.

తాయ్‌లండ్‌లో సీటో అధికార్ల పర్యటన

బాంగ్‌కాక్, మే 31: తాయ్‌లండ్‌లో నిర్మిస్తున్న సైనిక స్టేషన్లు, ఆయా ప్రదేశాలలో ఉంచిన సరంజామాలను తనిఖీ చేయటానికి ఆగ్నేయాసియా రక్షణ వ్యవస్థలోని ఎనిమిది రాజ్యాలకు చెందిన ఉన్నత శాఖాధికారులు నేడు 800 మైళ్ళు ప్రయాణం చేసి వచ్చారు. మాగుయాలఉన్న అటవీ ప్రాంతాలలోకూడ అమెరికన్ సైనికులు స్వాధీనస్థులుగా ఉండటం, రాకెట్లతో బాంబులతో సన్నద్ధమై ఏ క్షణాన అయినా బయలుదేరటానికి సిద్ధంగాఉన్న విమానాలను వారు గమనించారు.

చింతలపూతంలో 450 ఇళ్లు పరశురామ ప్రీతి

విశాఖపట్నంజిల్లా చింతలపూతంలో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదము సంభవించి 450 ఇళ్లు దగ్ధమయినట్లు ఒక స్త్రీ మరణించినట్లు ఇక్కడి పోలీసు కేంద్ర కార్యాలయానికి అందిన వర్తమానముద్వారా తెలుస్తున్నది.

విపరీతంగా పడగాడ్పులు: పెక్కుచోట్ల అగ్ని ప్రమాదాలు

భీమవరం, మే 30: భీమవరం తాలూకాలోపాడుబడ్డ గ్రామములో నిన్న సు అగ్ని ప్రమాదం సంభవించింది. సుమారు 100 ఇళ్లు, 200 బస్తాల ధాన్యం, ధాన్యపుగాదులు, బంగారం, కరెన్సీ నోట్లు, కొబ్బరికాయలు మంటలపాలు అయినాయి. భీమవరం అగ్నిమాపకదళ కేంద్రం అధీపతి శ్రీ మహమ్మద్ హుస్సేన్ ఆధ్వర్యాన అగ్నిమాపకదళం వారు వెంటనే వెళ్ళి మంటలను ఆర్పివేశారు.

ఆ రోజు సాయంత్రం భీమవరంలో అగ్ని ప్రమాదం సంభవించి 8 పూరిళ్లు, 15 గడ్డివాములు తగులబడ్డాయి. భీమవరం పాలకొల్లు అగ్నిమాపకదళాలు కలిసి మంటలను ఆర్పివేశాయి.

పడదెబ్బకు డ్రయివరు మృతి

ఆర్. టి. సి. బస్సు డ్రయివరు శ్రీ వి. ఎ. జి. రాజు నిన్న పడగాల్పు తగిలి దనిపోయాడు. నరసాపురంనుంచి వచ్చిన బస్సులో స్టీరింగ్ చక్రంమీద పడివున్న ఆయనను కండక్టరు, ఇతరులు చూసి స్థానిక ఆసుపత్రిలో చేర్చారు. కాని చికిత్స చేయకముందే మరణించాడు: భీమవరంలో రెండు మూడు రోజులనుంచి ఎండలు తీవ్రంగా వుంటున్నవి.

సోమవరంలో ప్రమాదం

ఖమ్మంజిల్లా సుధీర తాలూకా 'సోమవరం' గ్రామంలో ఆకస్మికంగా మేర్వడ్డ అగ్నిప్రమాదంవల్ల ముప్పై గృహాలు పరంపరాప్రీతి అయినవి. ఇరవై కుటుంబాలవారకూ నిరాశ్రయులైనారు. గ్రామస్థులకు సంబంధించిన దుస్తులు ఆహారపదార్థాలు మంటలకు ఆహుతి అయినాయనీ సమాచారం తెలియజేశారు. ధాన్యం, పశుగ్రాసం, కిరోసిన్ కాయలు మొదలైనవి కూడా కాలిపోయినవనీ తెలుస్తున్నది. నిన్న ఉదయం సంభవించిన యీ ప్రమాదం, గాలి తీవ్రతవల్ల అధికమై, చివరకు యిక్కడి అగ్నిమాపక కేంద్రంనుంచి ఫైర్ యింజన్ వచ్చే వర్యంతం అదుపులోకి రాలేదు. ఫైర్ యింజన్ వల్ల మంటలను ఆర్పివేసింది. (స్వ. వి.)

లేఖలు

ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ అయిన విద్యార్థులు

ఆర్యా! నేను 1959 వ సం॥ ఆగస్టు నెలలో మదరాసు కాలేజి ఆఫ్ ఇంజనీరింగ్ వారు ప్రకటించిన ప్రకారము విజయవాడలో గల రూపసులు ఇండస్ట్రియల్ ట్రయినింగు అయినాను. ట్రయినింగులో నుండగా అచ్చట నా చేత, మరియు నా వంటి 60 మంది విద్యార్థులచేత "ఇండస్ట్రియల్ వర్కు షాపు," కో ఆపరేటివ్ టేసిన్ పై స్థాపించుటకు గాను మనిషి 1 కి రు 200/-లు చేరు కేపిటలుగా పనులు చేసినాము. దీనికి గవర్నమెంటువారు సహాయము చేయుదురనియు, అందులో మే మందరము మెంబర్సమై ఆ వర్కు షాపు నడుపుట కు కొంత ముందు పని యు నెన్నియున్నారు మా బలిసే మా ముందు జట్టు వారివద్దకూడా డబ్బు (ముప్పిం 110 మంది విద్యార్థులనుండి సుమారు రు 22000/-) వసూలు చేసినారు. మేము ట్రయినింగుపొంది ఇప్పటికి 2½ సం॥ అయినది. కాని ఇంతవరకు ఆ కాలేజి డైరక్టరువారు గవర్నమెంటుతో ఉత్తర ప్రత్యుత్తరములు జరిపినది లేదని మే మున్నియూ వర్యాయములు బ్రాతిమూలకముగా అడిగినను వారెట్టి జవాబునుగాని, తీసికొనుట దర్యమనుగాని మాకు తెలుపుట చేయలేదు. ఇప్పటికైనను పర్సనెంటువారు తగుదర్యా తీసికొని నా బోటి పేద విద్యార్థులకు ఉపాధి చూపుదురని పత్రికామూలముగా ప్రార్థిస్తాయున్నాను.

—కొలారి: మధుసూదనరావు (బొబ్బిలి.)

* * *

అనకాపల్లి ప్రాంతంలో నీటి పనరులు

ఆర్యా, విశాఖజిల్లాలో పంట్ల విధానం పర్యాదారంపై నా దారపడియున్నది. ఈ జిల్లాలో ప్రాజక్టులు గాని రిజర్వాయర్లుగాని లేవు. అనకాపల్లిప్రాంతంలో శారదానది నీరుసముద్రములో జేరిపోవుచుతిప్పు. అదనపు నీరు నిలవజేసుకునే రిజర్వాయర్లుగాని లేవు. మూడోప్రణాళికలో నైనా. అధికపంటలకై శారదానది జలాధారస్కీములుగాని, వరద నివారణస్కీములుగాని లేవు. కనుక వరదనివారణకు జమ్ముగెడ్డ రిజర్వాయరు. అనేగుపాలెం తోటాడ కట్టుద్వారా ముసుగుపాకలకు బాయేపెద్దకాల్వను తురవుత్తు చేయించాలని విజ్ఞప్తి.

—నూరిశెట్టి జగన్నయ్య (అనకాపల్లి).

* * *

హిందీబోధనకు విరియుట్లు

ఆర్యా! ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు 1958 మార్చి నుండి ఎస్. ఎస్. ఎల్ సి. లో హిందీభాషను అనివార్యము చేయుము ఉత్తీర్ణతకు 15 మార్కులు నిర్ణయించి యున్నారు. చాల సంతోషము. కాని వారమునకు 2 పీరియడు మాత్రమే నిర్ణయించి. జాతీయ భాషాబోధనకు 2 పీరియడ్లు చాల తక్కువ. జాతీయ భాషాబోధనకు కనీసము వారమునకు 4 పీరియడ్లు నిర్ణయించి విద్యార్థుల విద్యా పరిపూర్తికు, ఉపాధ్యాయుల ఉత్సాహమునకు తోడ్పడవలసి నదిగాను 1962 జూలైనుండి అది ఆరులలోనికి పెరుగునట్లు,

హెచ్. ఎస్. సి. పరీక్షాఫలితాలు

హైదరాబాద్, జూన్ 2 : ఆంధ్రప్రదేశ్ సెకండరీ విద్యామండలి 1962 మార్చి—ఏప్రిల్ నెలల్లో నిర్వహించిన హెచ్. ఎస్. సి. పరీక్షలో ప్యాసయిన అభ్యర్థుల నంబర్లు:

మొదటి తరగతి

ప్రతిభాక్రమంలో మొదటి మూడు స్థానాలు పొందినవారు:—నెం. 9870 తేజీ శంకరలాల్ మధుర్ (లిటిల్ ఫ్లవర్ హైస్కూలు హైదరాబాద్), నెం. 9871 సురేంద్ర కిషోర్ మధుర్ (లిటిల్ ఫ్లవర్ హైస్కూలు, హైదరాబాద్), నెం. 2030 ఎస్. పెద్దన్న (ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కరీంనగర్.)

138 72 77 78 94 216 40 48 65 70 71 97 327 35 465 519 78 663 73 738 41 42 63 88 984 1059 1157 66 1239 1373 1451 1513 36 47 48 52 56 65 66 71 88 1650 1731 1864 68 77 1997.

2017 18 20 45 63 72 2133 39 86 89 91 2267 2362 70 76 80 81 83 2495 2500 05 13 33 53 59 82 2735 41 58 2879 80 90 94 2916 94.

3021 22 3211 72 3326 70 3436 60 63 3569 72 90 95 3661 64 3871 3936.

4031 4330 32 85 99 4434 46 51 59 86 4566 69 74 4611 22 81 96 99 4734 35 4829 75 95 4925 29 39 59.

5158 5494 5524 26 5632 5701 11 5811 57 5901.

6137 49 6216 19 25 77 6321 56 74 6446 47 74 6509 14 57 6605 79 6763 67 72 73 83 6813 22 48 82 88 6934.

7214 51 7434 39 65 87 7538 39 7601 63 66 71 7717 38 39 7847 73 7916 46 92.

8252 8378 94 8427 28 81 8555 98 8696 8804 67 70 8932 42 44.

9204 06 08 09 36 9312 16 23 26 31 40 45 47 9468 74 78 81 82 9516 36 59 9640 9732 33 36 37 39 42 45 49 51 53 58 62 73 9800 18 20 25 39 43 46 47 48 49 51 53 54 55 56 57 58 59 61 63 65 66 67 69 76 90 95 96 9906 07 08 15 19 21 22 26 27 33 40.

10087 91 93 95 99 10102 09 47 48 50 51 52 53 61 93 10230 41 78 79 87 88 96 99 10300 04 60 75 76 81 10416 19 24 10512 13 19 26 28 31 32 61 63 64 65 66 67 71 73 75 80 81 82 85 94 10613 16 23 10853 10962.

11805 08 43.

12117 20 12302 31 12462 67 71 12839.

14865 97.

16184 16628.

రెండవ తరగతి

8 10 11 20 121 30 44 49 50 55 57 63 64 66 67 68 73 74 75 76 80 81 83 92 93 95 97 98 99 200 02 08 09 13 19 21 24 39 42 44 45 53 54 66 67 68 69 72 75 76 78 81 313 15 17 22 25 29 32 37 48 55 57 59 61 63 66 67 68 76 88 91 97 403 05 06 07 10 11 13 15 16 27 29 30 33 37 41 43 48 61 63 64 71 72 74 522 24 31 56 63 76 79 620 33 35 46 75 81 87 90 96 97 98 713 14 39 43 45 46 47 49 51 57 65 67 69 71 86 87 806 17 19 20 31 40 68 75 78 886 905 11 12 22 57 66 69 71 75 78 83 87 89 90.

1019 22 23 30 31 44 46 52 53 56 58 67 70 81 1101 48 52 53 54 55 56 58 59 64 69 72 73 75 77 82 83 98 1212 28 32 38 42 43 50 51 69 96 1310 49 68 70 74 86 95 1421 26 27 45 53 55 59 63 64 65 69 70 71 73 82 84 85 99 1500 01 02 04 09 11 12 14 15 25 37 38 39 40 41 43 44 45 46 49 50 51 53 54 57 58 59 60 61 62 63 64 67 68 69 70 72 73 74 75 76 77 78 79 80 81 82 83 85 86 87 90 91 93 97 1600 35 45 46 47 48 51 52 53 57 58 73 74 78 86 90 91 93 94 1705 19 24 33 42 48 50 70 1800 02 65 66 67 69 73 74 76 78 81 82 86 94 95 1907 52 53 55 56 61 73 83 89 91 94 2000.

2011 12 13 14 16 19 21 22 23 24 25 26 28 29 30 31 33 34 38 40 46 47 48 50 52 54 55 57 59 64 66 68 78 97 2112 24 35 38 42 48 49 63 73 85 87 88 90 92 94 95 96 97 99 2203 14 15 16 35 36 60 63 64 65 69 72 74 75 83 86 93 95 2302 06 35 36 37 38 42 59 68 69 71 73 74 79 84 85 86 87 2420 28 39 46 67 70 2503 07 20 23 24 28 31 38 39 40 41 49 50 57 64 65 67 78 80 81 83 85 86 94 2608 2737 39 40 45 46 50 53 54 57 65 69 74 78 2818 19 20 21 23 24 30 31 32 33 35 36 37 38 40 43 48 67 68 72 81 89 95 97 2904 07 11 36 38 55 79 81 92 93 97.

3002 20 23 3101 17 23 36 37 38 41 97 3200 09 10 49 51 68 71 80 94 95 3303 07 18 25 28 42 45 46 49 66 67 69 72 75 76 81 94 96 3401 29 30 31 32 33 50 53 54 58 61 64 68 71 84 3539 41 43 57 60 62 65 74 79 83 89 93 94 3601 07 08 27 41 55 56 58 59 60 65 67 73 74 84 91 3720 26 28 34 36 46 47 50 51 56 57 58 60 70 76 83 88 89 97 99 3800 02 05 08 09 17 18 19 20 25 62 69 70 79 80 89 90 99 3912 22 26 30 33 37 38 39 40 41 42 44 46 49 83 91 97.

4001 10 20 24 27 29 32 37 74 79 80 85 4108 10 17 20 67 89 95 96 97 4200 03 04 15 31 42 44 45 52 53 55 61 72 81 98 4311 44 81 82 93 4405 06 26 35 38 43 48 54 57 60 62 63 64 66 70 71 76 80 85 87 90 4507 09 17 65 68 70 71 72 73 76 78 79 81 83 91 4613 14 15 16 17 18 20 21 23 45 61 62 63 64 67 69 80 4706 45 59 96 4809 10 12 25 27 31 56 69 77 87 94 97 99 4907 12 14 15 20 21 22 23 24 26 36 40 44 48 51 54 57 58 87.

5010 12 57 81 82 5135 38 39 41 48 49 53 59 71 89 93 5204 07 10 14 19 21 35 38 42 44 46 47 65 66 70 71 75 5316 19 61 64 70 97 5401 20 26 39 90 95 99 5500 04 09 20 21 22 23 30 33 35 38 42 69 5608 16 22 24 25 27 28 30 31 34 37 40 42 46 92 94 5709 16 29 43 45 49 61 82 95 99 5800 06 07 17 27 33 34 38 41 43 51 52 56 75 95 99 5902 09 26 43 65 70 75 81 83 91 98 99.

6004 05 11 26 31 52 55 57 61 80 85 88 6100 10 11 17 19 26 34 41 50 52 60 61 6204 14 20 21 22 52 53 57 58 78 79 81 85 89 6354 63 64 72 73 75 76 80 82 84 85 6423 31 34 48 49 50 51 52 53 75 76 77 78 80 98 99 6500 03 04 05 16 17 32 35 47 48 49 50 53 59 84 85 89 93 95 97 6612 52 90 6734 59 61 64 70 71 74 77 78 81 85 86 89 91 6808 11 17 18 20 21 24 25 26 28 29 33 36 47 50 76 87 89 90 92 6900 01 02 06 07 08 20 21 30 33 35 42 51.

7005 07 10 56 59 60 7158 97 7200 02 12 18 19 38 53 55 56 61 7304 07 12 22 23 24 30 40 45 50 56 81 92 93 94 7409 15 16 21 26 27 30 35 36 38 41 44 52 53 54 55 56 58 59 61 62 64 66 67 70 71 72 74 75 76 79 80 81 82 84 85 88 90 91 96 98 7500 11 40 42 43 45 46 47 62 73 77 80 81 83 7602 04 05 32 33 49 52 60 65 78 79 85 87 93 95 7700 05 07 10 11 16 22 24 25 26 30 44 45 52 56 58 60 62 69 79 84 86 88 93 7800 22 45 46 50 57 60 74 75 76 79 80 81 82 84 99 7904 18 38 40 41 45 59 63 75 86 87 98.

8007 13 15 17 20 22 26 27 31 33 36 38 39 40 47 49 63 64 68 69 70 77 79 8103 15 25 26 27 62 71 8253 56 58 63 64 80 86 87 88 98 99 8309 11 14 17 19 21 24 28 58 60 74 84 86 88 93 95 8440 51 54 61 64 71 72 73 74 75 82 86 8500 13 23 25 28 48 49 50 57 60 61 62 66 67 68 71 72 75 91 92 93 94 96 97 8600 02 04 05 06 14 15 17 18 19 24 26 27 28 29 30 54 60 95 8713 14 15 23 34 35 43 44 45 46 8800 01 02 03 05 06 07 11 15 16 17 38 43 44 52 61 69 71 75 77 8902 03 19 20 23 24 26 27 30 31 38 41 43 45 48 49 55 56 60 61 66 67.

9004 05 86 87 9101 07 15 17 18 19 24 30 34 64 9200 01 02 03 05 10 16 18 19 20 23 24 25 27 29 30 34 9310 11 14 17 18 19 21 24 25 27 32 33 34 52 53 9444 45 47 48 57 63 65 69 70 72 73 83 84 89 90 93 95 9500 01 02 04 14 15 26 28 29 30 32 33 38 58 66 68 9639 41 42 44 45 46 48 50 52 53 57 9731 34 40 44 46 47 48 50 52 54 55 56 57 59 60 61 63 64 65 66 68 71 74 76 77 78 81 83 84 85 87 88 89 93 95 96 97 9801 02 03 04 07 08 09 10 11 12 13 14 16 19 21 23 24 25 26 28 31 33 34 36 38 40 41 42 44 45 50 52 60 62 64 68 72 73 74 78 81 82 88 89 91 92 93 94 98 99 9904 05 09 10 11 13 14 16 17 18 20 23 24 25 29 30 32 34 38 39 43 46 51 53 54.

